# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి14: వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్దతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన

మిగతా 3లో..

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం 16-02-2024




# రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ %ఙజజ% అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ %దీ%-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన

మిగతా 2లో..

## రాజ్యసభకు వద్దిరాజు రవిచంద్ర

# నామినేషన్ దాఖలు

హైదరాబాద్,ఫిబ్రవరి14: రాజ్యసభ స్థానానికి జరిగే ఎన్నికల కోసం వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభకు మరోసారి వద్దిరాజు రవిచంద్ర పేరును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం వచ్చే ఏప్రిల్‌లో ముగియనున్నది. మొదటి దఫాలో దాదాపు రెండేళ్లుసభ్యుడిగా కొనసాగారు. 2022లో అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది. ప్రస్తుతం పదవీకాలం మ-ుగియనున్న నేపథ్యంలో ఇటీవల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 27న రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఆయనకు రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు.



# ఆర్థికమంత్రి చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు

- బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారు
- అమలుకు నోచుకోలేని హామీలిచ్చారు
- ఆ విషయం భట్టికి కూడా తెలుసు
- కాంగ్రెస్ హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదు
- బడ్జెట్‌పై బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి14:
తెలంగాణ ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చాలా తెలివిగా వ్యవహరిస్తున్నరని.. అందుకే బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారని బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోలేని హామీలిచ్చారని భట్టికి కూడా తెలుసు అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు రాష్ట్ర బడ్జెట్ కాదు కదా.. దేశ బడ్జెట్ కూడా సరిపోదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హామీలు నెరవేరాలంటే ఏడాదికి లక్ష యాభై వేల కోట్లు కావాలన్నారు. ఏటా మహాలక్ష్మి పథకానికి 17 వేల కోట్లు కావాలని.. కానీ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన

మిగతా 2లో..


# కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు?

## ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..?

## సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్,ఫిబ్రవరి14: ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..? అని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ అహంభావం, అవినీతి వల్లే.. ఉద్యమ పార్టీకి కూడా ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అనడమేంటి కేసీఆర్ అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేశావా.. చెపరాసి నౌకరి చేశావా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి

మిగతా 2లో..



## బాధితులకు అండగా నిలిచేవే

# భరోసా కేంద్రాలు

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మెదక్,ఫిబ్రవరి14:
మహిళలు, చిన్నారులు ఎలాంటి వేదనకు గురికాకుండా ప్రభుత్వ యంత్రాంగం మేమున్నామని తెలిపేది భరోసా కేంద్రమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ.2 కోట్లతో మెదక్ లో నిర్మించిన భరోసా కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ప్రారంభించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ఎలాంటి లైంగిక దాడికి గురైనా తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేసుకునీ వైద్యం అందించాలన్నారు. అలాగే కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా జడ్జి మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు. 2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని, వారికి సుమారు రూ.27 లక్షల

మిగతా 3లో..

# త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

మేయిన్ పేజీ తరువాయి..

తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీష్ రావును చూస్తుంటే మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని సీఎం నిలదీశారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. 3,650 రోజులు అధికారంలో ఉండి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టామని.. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్‌రెడ్డి అడిగారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారని తెలిపారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందని ఆరోపించారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామని ప్రకటించారు. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని.. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో దీనికి కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

మేయిన్ పేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభా కాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధి తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు. జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

మేయిన్ పేజీ తరువాయి..

ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించికున్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

# టి హెచ్ ఆర్ కంప్యూటర్ ల్యాబ్


**రూ.50లక్షలతో సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు**

**త్వరలో గర్ల్స్ హై స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించ నున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో విద్యా రంగం లో విరాజిల్లుతుంది. ఇప్పటికే ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల గత ప్రభుత్వం లో హరీష్ రావు చొరవ తో నాట్కో వారి సౌజన్యం తో డిజిటల్ బోధన, కంప్యూటర్ ల్యాబ్ తో కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దారు.అదే తరహా లో మల్టి పర్పస్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ లను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం గర్ల్స్ హై స్కూల్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి చొరవ తో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లిష్ మీడియం విద్యార్థుల కు డిజిటల్ బోధన కు 8 క్లాస్ రూమ్స్ లో 8 స్క్రీన్ లు ఏర్పాటు చేశారు. దాదాపు 50లక్షల సి ఎస్ ఆర్ నిధులతో గర్ల్స్ హై స్కూల్ లో 21కంప్యూటర్స్ తో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు అయింది. పనులు తుది దశకు చేరుకున్నాయ్ త్వరలోనే మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించనున్నారు.

**హరీష్ రావు సార్ కు థ్యాంక్స్...**

మా పాఠశాల ను ఒక కార్పొరేట్ స్థాయి లో అభివృద్ధి చేస్తూ కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు



చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.. ఒక అన్నల..ఒక తండ్రి ల మాకు అన్ని రకాల విద్య ను ప్రోత్సహిస్తు పేద విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న హరీష్ రావు కి విద్యార్థులు మనస్ఫూర్తిగా థ్యాంక్స్ హరీష్ రావు సార్ అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గావ్ చలో బస్తి చలో

తొగుట ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి )

మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా చందాపూర్ గ్రామానికి ప్రవాసీ కార్యకర్త అయిన ఎంపీటీసీ ల ఫారం తోగుట మండల అధ్యక్షులు కంకణాల నర్సింలు చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్.గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు



# బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి..

పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. మహిళలు, పిల్లలు ఎలాంటి మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రాలు రాని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్దతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్దతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు.

ప్రజాజ్యోతి
శుక్రవారం 16-02-2024

## శెట్టిపల్లి లో వాల్ బాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన గ్రామ యువకు నాయకులు గోదాదేవి సత్యం.

**ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి.**

ఆమనగల్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో ఆల్ ఇండియా వాల్బాల్ టోర్నమెంట్ ప్రారంభం ప్రారంభకులు మండల యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ యువకిశోరం అందర్నీ కలుపుకోగుణం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి గ్రామ మాజీ గోదాదేవి, సత్యం ప్రారంభించారు టోర్నమెంట్స్ 50 పాల్గొన్నావని మాస్టర్ సురేష్ తెలిపారు ఈ కార్యక్రమం ప్రారంభం గోదాదేవి ప్రారంభించారు కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు కార్యక్రమం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు సర్పంచ్ అయినా మొదటి రోజు నుంచే క్రికెట్ టోర్నమెంట్స్ వాలీబాల్ టోర్నమెంట్ ఆరంభించడం జరిగిందని




వాల్బాల్ ప్రారంభ సభలో గోదావరి సత్యం తెలిపారు మూడు రోజులు జరిగే కార్యక్రమానికి పాటల పోటీలకు మంచి సంబంధాన్ని పలు ప్రాంతాల నుంచి వాల్బాల్ టోర్నమెంట్ క్రీడాకారులు పాల్గొని ప్రధమ ద్వితీయ తృతీయ చతుర్థి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఆచారి బి కృష్ణ ప్రసాద్ కృష్ణారావు చంద్రమౌళి అర్థం ప్రసాద్ సిహెచ్ నరసింహ సీఎం వెంకటాచారి శెట్టిపల్లి వెంకటయ్య గుర్రం కేశవులు మాజీ మార్కెట్ చైర్మన్ మధు సురేష్ మల్లేష్ మహమూద్ రాజు భాషా పాండు వాలీబాల్ టోర్నర్స్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**
తరచు భార్య భర్తల మధ్య గొడవల కారణంగా మనస్థాపానికి లోనై చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పంచదేవ్ పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పంచదేవ్ పహాడ్ గ్రామానికి చెందిన మేకల సిద్దు అలియాస్ రాజు (28) అనే యువకుడికి ఒక సంవత్సరం క్రితం గుడెబల్లూరు గ్రామానికి చెందిన జ్యోతితో వివాహం జరిగింది, భార్యాభర్తలు తరచుగా గొడవపడుతుండే వారని, మూడు రోజుల క్రితం ఏడు గంటల సమయంలో భార్యాభర్తలిద్దరూ గొడవ పడగా అతని భార్య తన పుట్టింటికి వెళ్ళి వెళ్లిపోవడంతో మృతుడు మేకల సిద్దు అలియాస్ రాజు తీవ్ర మనస్థాపం చెంది పారేవుల గ్రామ శివారులోని కెనాల్ పక్కన గల చింతచెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటుగా వెళ్తున్న రైతులు స్థానికులు అది చూసి మృతుని తండ్రికి తెలియజేయడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి తన పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతుని తండ్రి వెంకటప్ప పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.



# వెటర్నరీ కళాశాల తరలింపు అంటే..కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట కు అన్యాయం చేసినట్టే

### సిద్దిపేట వెటర్నరీ కళాశాల ను కొండగల్ కు తరలిస్తే ఉద్యమం చెపడతాం

### వెటర్నరీ కళాశాల తరలింపు పై ఖండించిన సిద్దిపేట బి ఆర్ ఎస్ పార్టీ యువజన,విద్యార్థి విభాగం నాయకులు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
సిద్దిపేట లో మనషుల, పంటల, పశువుల వైద్యున్ని తయారు చేసే విద్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాం అని సిద్దిపేట విద్యార్థుల కలల ను నిజం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభివృద్ధి ని, కలల కాలరాసేందుకు కళాశాల, అగ్రికల్చర్ కళాశాల కు లేని అడ్డంకి వెటర్నరీ కళాశాల కు ఎందుకు వచ్చింది. అన్నారు సిద్దిపేట వెటర్నరీ కళాశాల తరలింపు అంటే సిద్దిపేట లు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసినట్టే.దీని పై సిద్దిపేట కాంగ్రెస్ వైఖరి ఎంటో చెప్పాలి.. పనులు ముమ్మరంగ సాగుతున్నాయి, తరగతుల నిర్వహణకు



కుట్ర లు పన్నిందని అందులో భాగమే సిద్దిపేట వెటర్నరీ కళాశాల ను కొడంగల్ కు తరలించడం అని. సిద్దిపేట కు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయడమని బిఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు.గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వెటర్నరీ కళాశాల ను మంజూరు చేస్తే దాన్ని కొడంగల్ కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తునమన్నారు.. సిద్దిపేట లో మనుషుల, పంటల, పశువుల వైద్యులను తయారు చేసే విద్యాలయాలు, కళాశాల లు ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ది అన్నారు.మెడికల్ అనుమతి కి ప్రతి పాదనలు పంపారు అయిన కానీ కొండగల్ కు సిద్దిపేట వెటర్నరీ కళాశాల ను తరలించడం తీవ్ర అన్యాయం చేసినట్టే. అన్నారు కొండగల్ కు సిద్దిపేట వెటర్నరీ కళాశాలను తరలిస్తే ఉద్యమం తీవ్ర తరం చేస్తాము అన్నారు. కార్యక్రమం లో యువజన విభాగం విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు మెరుగు మహేష్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, యువజన, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు రజని కాంత్ రెడ్డి, శ్యామ్ యాదవ్, పట్టణ యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ గౌడ్, పట్టణ సమన్వయ కర్త ఇరుగంటి రమేష్, యువజన విద్యార్థి విభాగం నాయకులు బెల్లం కొండ వెంకట్, రాగరం రాము, సాయి చరణ్ గౌడ్, బత్తిని శ్రీను, ఎర్రోళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిని సందర్శించడం చాలా సంతోషంగా ఉంది

### దేశ ఆర్థికాభివృద్ధికి రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

### గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు

### సిద్దిపేట-మనోహరబాద్ రైల్వే లైన్ ద్వారా రైతుల ఉత్పత్తులను సరఫరా చేస్తాం: కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

సిద్దిపేట(కొమురవెల్లి) ప్రజాజ్యోతి: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మోహన్ యాదవ్ తో కలిసి సిద్దిపేట జిల్లా కొమురవెల్లి వద్ద రైల్వే (హాల్ట్ ) స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి.కొమురవెల్లి రైల్వే స్టేషన్ శంకుస్థాపన సందర్భంగా మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ నేను నా ఇంటికి తిరిగి వచ్చినట్లు అనుభూతి పొందుతున్న





అన్నారు . కొమురవెల్లిని సందర్శించడం చాలా సంతోషంగా ఉంది.అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు కొమురవెల్లి రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన కార్యక్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.దేశంలో జరుగుతున్న రైల్వేల ఆధునీకరణ కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది.అన్నారు దేశంలో తూర్పు-పడమర-ఉత్తర-దక్షిణం.ఇలా అన్ని ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ పెరిగింది.అన్నారు ఆర్మీ రవాణా కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు .దేశ ఆర్థికాభివృద్ధికి రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.అని మల్లన్న దర్శనానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే విధంగా అన్ని అడ్వాన్స్ ఫీచర్లతో స్టేషన్ను త్వరగా నిర్మాణం జరగాలని ఆశిస్తున్నాను.అన్నారు అయోధ్యలో రామ మందిర నిర్మాణం దేశంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణం.అన్నారు రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధ సమయంలో భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది. అని కొనియాడారు

మహాకాల్ ఉజ్జయిని సందర్శించడానికి మధ్యప్రదేశ్ కు రావాలని నేను ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాను.అన్నారు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్తో ప్రభుత్వాన్ని నడుపుతున్నందుకు గర్విస్తున్నామన్నారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న దర్శానానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ నిర్మించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు. అని తెలిపారు ఈ స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రైల్వేశాఖా మంత్రి అశ్విణి వైష్ణవ్ కి ధన్యవాదాలు. తెలియజేశారు .కొమురవెల్లి కొండ ప్రాంతం కాబట్టి చుట్టు ప్రక్కల ఏటవాలుగా ఉండటం వలన స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా లేదని గతంలో నివేదిక ఇచ్చారు.అని ప్రధానమంత్రి ని చాలాసార్లు కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామి విశిష్టత వివరించాను.అన్నారు వెంటనే మోదీ రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ని రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం ఆదేశించారు.అని అన్నారు భక్తుల సౌకర్యార్థం నరేంద్ర మోదీ కృషితో రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకుంటున్నమన్నారు.గతంలో ఈ రైల్వే లైన్ ను ప్రధాని మోదీ ప్రారంభించారు.అని గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు.అన్నారు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం అనేక లైన్ల నిర్మాణాలు చేపట్టారు.అని సుమారు 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాం.అన్నారు రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్, రూ.450 కోట్లతో కాచిగూడ రైల్వే స్టేషన్, కొత్తగా చర్లపల్లి రైల్వే టర్మినల్ నిర్మాణం చేస్తున్నమన్నారు. గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.251 కోట్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6వేల కోట్లకు పెంచారు.అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తే తొందరలోనే రీజినల్ రింగ్ రోడ్ పూర్తవుతుందన్నారు

రింగ్ రోడ్ పూర్తయిన తర్వాత 8,9 జిల్లాలను కిలిపే రింగ్ రైల్వే లైన్ ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు

సిద్దిపేట-మనోహరబాద్ రైల్వే లైన్ ద్వారా రైతుల ఉత్పత్తులను సరఫరా చేస్తాం. అని కొమురవెల్లి రైల్వే స్టేషన్ నుండి దేవాలయం వరకు పక్కా రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం.అన్నారు టికెట్ బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ హాల్ నిర్మిస్తాం. ఫ్రీ వైఫై కూడా అందిస్తాం.అన్నారు మల్లిఖార్జున స్వామి పాదాల చెంత అత్యంత ఆధునికంగా రైల్వే స్టేషన్ నిర్మించుకుంటున్నాం. అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు , జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ , దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ , డివిజనల్ రైల్వే మేనేజర్, హైదరాబాద్ డివిజన్, లోకేష్ విష్ణోయ్ రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో
## అయోధ్యకు బయలుదేరిన బిజెపి కార్యకర్తలు



**కొడంగల్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి** అయోధ్యలోని బాల రాముడిని దర్శించుకొనుటకు కొడంగల్ భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పలువురు కార్యకర్తలతో కలిసి అయోధ్యకు బయలుదేరి వెళ్లడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.

### వాలీబాల్ ఫైనల్ పోటీల ఇరుజట్లకు
## శుభాకాంక్షలు తెలిపిన రోహిత్ మహారాజ్, వెంకటేష్ మహారాజ్





**బషీరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలం కొర్విచేడ్ ఘాని లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ను కొర్విచేడ్ మాజీ సర్పంచ్ సునీత సేవ్య రాథోడ్ నిర్వహించగా ఇవాళ ఫైనల్ పోటీలను ఇరు జట్టులకు శుభాకాంక్షలు తెలిపి ఫైనల్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ యువ నాయకుడు రోహిత్ మహరాజ్, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్, చందర్, మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన
## బషీరాబాద్ బిసి సంఘం మండల అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్



**బషీరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ ఇరుజట్లకు పంపిణీ చేసిన బషీరాబాద్ మండల్ బీసీ సంఘం అధ్యక్షుడు, నరేందర్ ముదిరాజ్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో మట్టిలో మాణిక్యం క్రీడాకారులు ఉంటారు కాబట్టి వారి నైపుణ్యాన్ని బయటికి తీయడమే ఇటువంటి టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం మంచిదని పేర్కొన్నారు కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,ఎన్ దస్తప్ప, సుదర్శన్, భసంత్ ఎన్, అశోక్ ,నారాయణరెడ్డి ,మంగలి వెంకటప్ప యం, గోవింద్, అల్తాఫ్ హుసేన్, గ్రామ పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్
## టీచర్ (పిజిటి )గా సెలెక్ట్ అయిన జీవన్గీ, సంజీవరెడ్డి



**బషీరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ( పిజిటి) గా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గీ గ్రామానికి చెందిన కయ్యం, సంజీవరెడ్డి, మంగళవారం రోజు విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో పిజిటిగా (ఫిజికల్ సైన్స్) టీచర్ ఉద్యోగం సాధించినందుకు ఈ సందర్భంలో కుటుంబీకులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి
## వేడుకలో పాల్గొన యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈరోజు రాజాపూర్ మండల కేంద్రంలో మారియమ్మ యాడి, సేవలాల్ మహరాజ్ ను దర్శించుకుని, బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన %దీ=ూ% పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి గారు మాట్లాడుతూ గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని ఆకాంక్షిస్తూ.. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఎందరో అభాగ్యులకు మార్గదర్శకుడు
### – సంత్ సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవం



**తాండూర్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :-** ఎందరో అభాగ్యులకు మార్గ నిర్దేశం చేసిన గొప్ప మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని రాష్ట్ర వీరశైవలింగాయత్–లింగబలిజ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఉదయ శంకర్ పటేల్, కార్యదర్శి ఎ.చెన్ బసప్ప, ఉపాధ్యక్షులు,కోటం సిద్ధి లింగం గుర్తు చేశారు. గురువారం రోజు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎందరో అనగారిన గిరిజన గిరిజనేతెర ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు అన్నారు.

## కష్టమ్ మిల్లింగ్ రైస్‌ను వెంటనే ఎఫ్‌సిఐకి డెలివరీ చేయాలి
### – రైస్ మిల్లర్లను ఆదేశించిన జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** 2022–23 సంవత్సరం కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ను వెంటనే ఎఫ్ సి ఐ కి కు డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్లతో సీఎంఆర్ రైస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి మాసంతం వరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైస్ మిల్లర్లు తమ వద్ద నిలువగా ఉన్న సీఎంఆర్ రైసును 100 శాతం ఎఫ్ సి ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాలో డిప్యూటీ తహసిల్దార్లు అందరూ ప్రతిరోజు మిల్లుల వద్దకు వెళ్లి సీఎంఆర్ డెలివరీ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన సమయంలో డెలివరీ చేయకుంటే తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు బాలేశ్వర గుప్తా, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ తప్పకుండా చేయించండి: తహశీల్దార్ వెంకటేశం



**బషీరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** బషీరాబాద్ తాహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామపంచాయితీల రేషన్ డీలర్లతో గురువారం రోజు తహశీల్దార్ వెంకటేశం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా రేషన్ డీలర్లను పరిచయం చేసుకోవడం జరిగింది, ఈ సందర్భంలో తహశీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ రేషన్ బియ్యం కి సంబంధించిన రిజిస్టర్ వివరాలు సక్రమంగా ఉండాలి, రేషన్ కార్డులో ప్రతి ఒక్కరు పేరు ఉన్నవారు ఈ కేవైసీ తప్పకుండా చేయించాలి, రేషన్ డీలర్ల లైసెన్సులు చేయించని వారురెన్యువల్చేసుకోవాలి,36గ్రామపంచాయతీలో ఎటువంటి అవకతవకలు లేకుండా నిరుపేద కుటుంబాలకు రేషన్ బియ్యం సక్రమంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ వెంకటయ్య, డీలర్ సునీల్ ప్రసాద్ ,వివిధ గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### నూతన్ భాద్యతలు స్వీకరించిన
## ఏసిపి శ్రీనివాస రావుకు శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస రావు ను గురువారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ పలువురు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో 50వేల ఎకరాలలో యాసంగి వరి సాగు

### - జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారిని రమాదేవి



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలో యాసంగీ వరి సాగు సుమారు 50,540 ఎకరాలలో నాట్లు వేయడం జరిగినదని వ్యవసాయ శాఖ జిల్లా ఇన్చార్జి అధికారిని రమాదేవి ఒక తెలిపారు. వరి పైర్లు కొన్ని చోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాలలో పిలక దశలోనూ ఉన్నాయని, ఈ యాసంగీలో కూడా నారుమడి మరియు పిలక దశలల్లో కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగుల ఉధృతి అధికంగా గమనించడం జరిగినది తెలిపారు. నివారణకు ఈ క్రింది సూచనలు పాటించాలని ఆమె రైతులకు తెలియజేస్తూ, నారుమడి దశలో కాండం తొలిచే పురుగు నష్టపరుస్తుంది గనుక నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా 600 గ్రా. పిప్రోనిల్ 0. 3జి గుళికలు వేయాలన్నారు. ఒకవేళ నారుమడిలో వేయకపోతే 15 రోజుల వేయ-స్సున్న, పిలకదశలో ఉన్న వరి పైరులో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలి. అలాగే మొగి పురుగు కాండం తొలిచే పురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10 జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతు సోదరులు గమనించాలన్నారు.

**అగ్రిటెక్ దక్షిణాది వ్యవసాయ యంత్ర ప్రదర్శన సదస్సు:** భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 16 నుండి 18 వరకు రైతులకు అగ్రిటెక్ దక్షిణాది సదస్సు నిర్వహించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జ అధికారిని రమాదేవి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి హాజరు కానున్నారని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ, రైతుల ఆదాయం రెట్టింపు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిద రకాల వ్యవసాయ ఉత్పత్తులను, యంత్రాలను ప్రదర్శించానన్నట్లు తెలియజేశారు. రైతులందరికి ఉచిత ప్రవేశం ఉన్నందున ఈ సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరారు.

## కొత్తపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్ వర్కర్ గోపాల్,కారోబార్ లక్ష్మణ్,వాటర్ లైన్మెన్ తుమ్మ చెన్నయ్య,స్లీపర్ వెంకటయ్య,బాలకృష్ణయ్య ను గురువారం గ్రామసభ సమావేశంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో వారిని విధులు,గ్రామపంచాయతీ కార్మికులను పరిశుభ్రతను సక్రమంగా నిర్వహించడంతో వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని నాయక్,పల్లెమోని హనుమంతు,కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల మన్యం,జంబుల రాజు,కర్ని శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జోగు శ్రీనయ్య,జోగు కృష్ణయ్య,ఎడ్ల సతీష్,పెంటల రమేష్, పెంటల రామచందర్,ఇప్ప పల్లి పాండు,కర్నే మన్నెంకొండ,పెంటల రమేష్ మరియుగ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన ఎంపీడీఓ నరేందర్ రెడ్డికి సన్మానం



**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ మల్కీజు గూడ నాయకులతో కలిసి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. మండలంలోని అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోను సుధాకర్ కోరారు. కార్యక్రమంలో నాయకులు జి ప్రవీణ్ రెడ్డి, జి.లింగారెడ్డి, డి పాండు, అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం అని వారి ఆసిస్సులతో గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని అన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, విష్ణు,శ్రీనివాస్ నాయక్, మునియా నాయక్, గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్,సురేష్ రాథోడ్, అమర్ సింగ్, వెంకట్ రావు నాయక్, బాబు నాయక్, గోపాల్ చిన్న రాథోడ్, భాష్య నాయక్,దేవా నాయక్, రాజు నాయక్,గోపాల్ పవర్ సేవాలాల్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

### - పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్



**కొత్తూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు స్థానిక మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సొమ్లు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్, నవీన్ చారి,గోవింద్ నాయక్,పెంటయ్య యాదవ్, ఆంజనేయులు నాయక్,చంద్రు, హనుమంతు, శంకర్,రంజా, బాలు,రాజు, శ్రీను, సోమ్లా ,రమేష్, రాంబాబు, రాబిన్ సింగ్, శ్రీను, దేవ సింగ్, రవి నాయక్, తార్య,సామ్య, రవి, హరియా, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా

## యెన్కెపల్లిలోని శ్రీ నాగులమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన



**మొయినాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలం యెన్కెపల్లిలోని శ్రీ నాగులమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగవైభవంగా బుధవారం ఉదయం ఎలగని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ ప్రజలు అంతా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా గురువారం హెూమం, పూజ, అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు, పంటలు, పొలాలు మంచిగా ఉండాలి అంటే గ్రామ దేవతలను పూజించాలని అన్నారు. గ్రామంలో ఉన్న వారు సుఖశాంతులతో ఉండాలి అంటే గ్రామదేవతలకు పూజలు చేసి నైవేద్యం సమర్పించాలని చెప్పారు. నాగులమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి నాగులమ్మ దేవతకు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు.

# గిరిజనుల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు సేవాలాల్

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ శ్రీనివాస్ నాయక్

## నక్కగుట్ట తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** కుల మత వర్గ విభేదాలకు, రాజకీయాలకు అతీతంగా మహనీయుల ఆశయాల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని నక్క గుట్ట తండాలో గురువారం గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బోగ్ బండార్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ అవతరించారని సేవాలాల్ బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకడని అన్నారు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని యావత్ మానవాళికి సేవాలాల్ ఆదర్శప్రాయుడని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదని అన్నారు. కార్యక్రమంలో పూజారి బావ్ సింగ్ నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కేతావత్ ప్రభాకర్ నాయక్, నందినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మందోని మైసమ్మ ఆలయం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

## – ముగ్గురు అరెస్టు..చోరీ సొత్తు స్వాధీనం

## – నిందితుల్లో ఒకరు హత్య కేసులో నిందితుడు

## – వివరాలు వెల్లడించిన కొత్తూరు సీఐ నరసింహా రావు




**కొత్తూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని భవాని నగర్ కాలనీలో మాందోని మైసమ్మ ఆలయంలో చోరీ కేసును కొత్తూరు పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. వివరాలను కొత్తూరు సిఐ సిఐ నరసింహారావు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. కొత్తూరు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులు 1) అమర్నాథ్ రాహుల్ సింగ్ %ం/శీ% బాబన్ సింగ్, 2)సన్నీ %ం/శీ% గులాబ్ సింగ్ 3)ముప్పుల మహేందర్ %ం/శీ% ముప్పుల నరసింహ, %చీఎ%-44 ఎంఆర్ఎఫ్ షోరూమ్ వెనకాల నిర్మానుష్య ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. వారిని పట్టుకొని విచారించగా మాందోని మైసమ్మ అమ్మవారి ఆభరణాలు,నగదును అపహరించినట్లు వారు ఒప్పుకున్నారు. వారి నుంచి ఆభరణాలను రికవరీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై జి.శ్రీనివాస్,ఏఎస్ఐ షేక్ అబ్దుల్లా,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మొయినాబాద్ గ్రామ సర్పంచ్ షేక్ మహబూబ్ సేవలు భేష్



**మొయినాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ గ్రామ సర్పంచ్ షేక్ మహబూబ్ తన ఐదేళ్ల పదవీ కాలంలో చేసిన సేవలు భేష్ అని పలువురు కొనియాడారు. ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో మొయినాబాద్ గ్రామ సర్పంచ్ మహబూబ్ ను గురువారం నాడు ఘనంగా సన్మానించారు. గ్రామానికి ఐదు సంవత్సరాలు సేవ చేసి, గ్రామంలో ఉన్నటువంటి అన్ని పార్టీల వారిని కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ షేక్ మహబూబ్ పని చేసారని కొనియాడారు. సర్పంచ్ ను సన్మానించిన వారిలో గ్రామ యువకులు షాబాద్ రాజ్ కుమార్. షాబాద్ ప్రవీణ్ కుమార్. జినుకుంటా ప్రమోద్ , పూసల పరమేష్, దుబ్బ శ్రీకాంత్. గోపి. తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

## – కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మూసాపేట్ డివిజన్, భరత్ నగర్ కాలనీకి చెందిన ఎస్ కవిత గత కొంతకాలంగా బ్రెయి-ఎన్ ట్యూమర్ తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మూసాపేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించి వారి సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిమ్స్ హాస్పిటల్లో చికిత్య కోసం గురువారం రూ. 3లక్షల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, ఎవ్వరికీ ఎలాంటి సహాయం కావాలన్న సకాలంలో చెయ్యడానికి తాను సిద్ధంగా నున్నానని ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపిశెట్టి దినేష్ కుమార్,ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, చున్ను పాషా,మహమ్మద్ మోసిన్, షేక్ సలాఉద్దీన్, తూము సంతోష్ కుమార్, నల్లోల రాజేందర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయండి

## – డాక్టర్ పిడమర్తి రవి, జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు




**బాలానగర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం ఈనెల 21 నుంచి మాదిగల జోడో యాత్ర తొలి విడత ప్రారంభమవు తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈ నెల 21న అమీర్ పేట్ హైదరాబాదులో మాదిగల జోడోయాత్ర ప్రారంభమై ఫిబ్రవరి 29న వరంగల్ జిల్లాలో మొదటి విడత మాదిగల జోడోయాత్ర ముగింపు ఉంటుందన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వర్గీకరణ బిల్లు పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టినందుకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఆనవాళ్లు లేకుండా చేయడం కోసం ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడోయాత్ర చేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వానికి రామాలయం మీద ఉన్న ప్రేమ సబండ వర్గాలపై లేదన్నారు. కింది కులాలకు ఉపయోగపడని ఎన్నో చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేశారని, కానీ మూడు దశాబ్దాల మాదిగల ఉద్యమాన్ని మాదిగల కోరికను నీరుగారుస్తూ కమిటీలతో కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పంతం - బిజెపి అంతం అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బూదాల బాబురావు, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డ యాదయ్య, దళిత బహుజన సంఘం అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, మహా ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు నర్సింగరావు, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ శక్తి అధ్యక్షులు సురేందర్ సన్నీ, తెలంగాణ దళిత దండు అధ్యక్షులు మొగులయ్య, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కరణ్, గోపాలకృష్ణ, బుర్ర సురేష్, యాదయ్య, గద్దల రమేష్, నక్క మహేష్ దేవరకొండ నరేష్, జోగు గణేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## – కార్పొరేటర్ ఆవుల రవీందర రెడ్డి



**బాలానగర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** నవ తెలంగాణ - బాలానగర్ కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డును స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి రోడ్డు నాణ్యత పనులను గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన పనులను ఆయన పరిశీలించారు. ఫిరోజ్ గూడ డివిజన్ పరిధిలో పనుల నిర్వహణలో నాణ్యతలు లోపించకుండా పనులు చేపట్టాలని, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పనులను చేపట్టాలని రవీందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్ పెక్టర్ రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, పాశం కృష్ణా యాదవ్, సూరి, శంకర్ గౌడ్, రమేష్ చౌదరి, పాశం రమేష్ యాదవ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్‌కు నివాళులు అర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** హిందు ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బంజారా యువ నాయకులతో కలిసి పీజేఆర్ నగర్ లో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజిన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, బాబునాయక్, యాదగిరి, పద్మయ్య, రాజశేఖర్, హరీష్, హనుమంతు, మోహన్ నాయక్, రవి నాయక్, కృష్ణ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మీ బాయ్ స్పోర్ట్స్ కంపెనీకి యాచ్ క్లబ్ కుర్రాళ్ల ఎంపిక




**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(వైసీహెచ్)లో శిక్షణ పొందుతున్న 13 ఏళ్ల యువ సెయిలర్లు బన్నీ బొంగూర్, అక్షయ్ కుమార్ మైసూర్లోని ప్రతిష్టాత్మక ఆర్మీ బాయ్ స్పోర్ట్స్ సెయిలింగ్ స్కూల్కు ప్రాథమికంగా ఎంపికయ్యారని వైసీహెచ్ హైదరాబాద్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జహీరాబాద్లోని బొంగూర్ కంజామలాపూర్లో నిరుపేద రైతు కుటుంబానికి చెందిన రతన్రాజ్, లక్ష్మి బొంగూర్లకు జన్మించిన బన్నీ బొంగూర్, డ్రైవర్ కుమారుడైన అక్షయ్ కుమార్ సబ్ జూనియర్ ఫ్లీట్ విభాగంలో ఆర్మీ బాయ్ స్పోర్ట్స్ కంపెనీలో అవకాశం దక్కించుకున్నట్లు చెప్పారు. యాచ్ క్లబ్ స్పాన్సర్ చేస్తున్న ఈ ఇద్దరు కుర్రాళ్లు ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల మద్దతు అందిస్తున్న సికింద్రాబాద్ రసూల్పురాలోని ఉద్భవ్ స్కూల్లో చదువుతున్నారని చెప్పారు.

# భారత దేశపు బ్రాండ్ ఇంద్రి-త్రినికి గుర్తింపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** పిక్కాడిలి డిస్టిల్లరీస్ హౌస్ నుండి దేశం గర్వించదగిన స్వదేశీ సింగిల్ మాల్ట్ బ్రాండ్, ఇంద్రి-త్రిని మరోసారి ప్రపంచంలో ఉత్తమమైన విస్కీలలో స్థానం సంపాదించిందని పిక్కడిలి డిస్టిలరీస్ ఫౌండర్ సిద్ధార్థ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశపు సింగిల్ మాల్ట్ బ్రాండ్స్ లో ఒకటిగా నిలిచిందని అన్నారు. 14కు పైగా అంతర్జాతీయ అవార్డ్స్ సంపాదించిందన్నారు. ప్రీమియం సింగిల్ మాల్ట్స్ ప్రపంచంలో ఉన్నత స్థానాలకు భారత దేశాన్ని తీసుకెళ్లిందని అన్నారు.

## యూనియన్ బ్యాంక్ సేవలు ఖాతాదారులు వినియోగించుకోవాలి



**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మాల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఖాతాదారుల సేవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు అందిస్తున్న సేవలను మేనేజర్ సిబ్బందితో కలిసి తమ కస్టమర్లకు తెలియజేశారు. మేనేజర్ బాలు మహందర్ మాట్లాడుతూ రైతులకు క్రాప్ లోన్లు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు ఇతర వాటికోసం బ్యాంకు రుణాలు మంజూరు చేస్తుందని ఖాతాదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆన్లైన్ డిజిటల్ బ్యాంకింగ్ సేవల ద్వారా సాధారణ బ్యాంకింగ్ వేళలకు మించి తెరిచి ఉంటాయని వినియోగదారులు సురక్షితమైన బ్యాంకు సేవలను పొందడం సులభతరమని వినియోగదారులు ఎప్పుడైనా బ్యాంకు సేవలు పొందవచ్చని పేర్కొన్నారు అనంతరం ఖాతాదారులను బ్యాంకు మేనేజర్ సిబ్బంది కలసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆదర్శ మార్గంలో నడవాలి



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి15/ తలకొండపల్లి)** తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో సేవాలాల్ మహరాజ్ 285వ.జయంతి వేడుకలు బంజారాల ఆరాధ్య దైవ గురువు శ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడవాలని మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్. సింగల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్. నాయకులు కొర్ర కృష్ణ. డాక్టర్ రవి. రమేష్. పాండు. బాలు నాయక్.కృష్ణ లు అన్నారు. తలకొండపల్లి మండల ఎక్స్ రోడ్ తో పాటు తలకొండపల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో గురువారం సేవాలాల్ మహరాజ్ 285వ.జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత సేవాలాల్ మహరాజ్ గారికి నైవేద్యంతో బొగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహరాజ్ తన బోధనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి కృషి ఎంతో చేశారని.వారి అభివృద్ధికి.తాండల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు.అలాంటి సేవాలాల్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గిరిజన యూవ నాయకులు పాల్గొన్నారు

# గుండె జబ్బులపై అవగాహనకు 'ది బ్రౌన్ హార్ట్'

- భారతీయులలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఇతరుల కంటే 2 నుంచి 4 రెట్లు అధికం
- భారతీయులలో 50 శాతం గుండెపోటు 50 ఏళ్లు కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలోనే

ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్ డాక్టర్ నిర్మల్ జోషి




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** గుండె జబ్బులతో బాధపడుతున్న భారతీయులలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ చిత్రీకరిస్తున్నట్లు ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి తెలిపారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి గుండె నిపుణులతో మాట్లాడి చిత్రీకరించే పనిని చేపట్టానని చెప్పారు.ప్రఖ్యాత కార్డియాక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తో కలిసి బంజారాహిల్స్ లోని విరించి హాస్పిటల్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ జోషి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోని అత్యుత్తమ వైద్యులను కలిగి ఉందన్నారు. వీరు భారతదేశంతో పాటు యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా తదితర దేశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు.ఎక్కడ పని చేసినా భారతదేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో గర్వించదగిన విషయం అన్నారు.నేను నిర్మిస్తున్న డాక్యుమెంటరీ పేరు 'ది బ్రౌన్ హార్ట్' అన్నారు.సుమారు 35 నుంచి 40 ఏళ్లు హెల్త్ కేర్ లో ప్రాక్టీసు చేశానన్నారు. రోగులను జాగ్రత్తగా చూసుకున్నానని తెలిపారు. ఈ సమయంలో ఒక రోగిని ఒక వైద్యుడు జాగ్రత్తగా చూసుకున్నప్పుడు, ఒకరి జీవితాన్ని మాత్రమే ప్రభావితం చేస్తారన్నారు. బ్రౌన్ హార్ట్ అనే కాన్సెప్ట్ అనేక జీవితాలను ఏకకాలంలో ప్రభావితం చేసే చాలా పెద్ద పని అన్నారు.దీనిని బ్రౌన్ హార్ట్ అని పిలవడానికి కారణం.. భారతీయల హృదయం ప్రత్యేకమైనదన్నారు. మనలో చాలా మంది త్వరగా గుండెపోటుకు గురవుతున్నారని చెప్పారు. చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని తెలిపారు. వైద్య సంఘం ద్వారా వివిధ వేదికలపైన ప్రజలకు తన ఆందోళనను వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు.నిజమైన పాత్రలు, జీవిత సంఘటనలతో కూడిన చిత్రం ద్వారా ఏదైనా చేయడానికి తనను ప్రేరేపించిందని తెలిపారు. ఇది చాలా ముఖ్యమైన అంశం అన్నారు. పూర్తి చిత్రాన్ని రూపొందించడం ప్రారంభించామన్నారు.నేను,జూన్లో సినిమా విడుదల కావాలన్నారు.డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నారన్నారు. ఆయన బీఐఎంఏ గ్రాఫ్టింగ్ అనే శస్త్రచికిత్సలో నిపుణులన్నారు.డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ టాప్ హార్ట్ సర్జన్ అన్నారు.ఈ చిత్రంలో భారతీయులు ఏమనుకుంటున్నారో వివరించడానికి ఎంపికయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ మాట్లాడుతూ బీఐఎంఏ బైపాస్ సర్జరీ విస్తృత ప్రయోజనాలను వివరించారు. ప్రామాణిక కేసులలో ఒక శాతం కంటే తక్కువ రిస్క్తో చేసిన ఈ సర్జరీ ఇప్పటికే రోగులలో జీవన నాణ్యత పరిమాణాన్ని ఎలా మెరుగుపరిచింది చెప్పారు. దీంతో స్ట్రోక్, కిడ్నీ దెబ్బతినడం, కాలేయం దెబ్బతినడం వంటి అన్ని ప్రమాద కారకాలను మినహాయించ గలుగుతామని చెప్పారు. డాక్టర్ జోషి ప్రశంసలు పొందిన చిత్ర నిర్మాత అన్నారు.ఆయన సినిమాలు లండన్లోని సత్యజిత్ రే ఫిల్మ్ ఫెస్టివల్తో సహా పలు ఉత్సవాల్లో ప్రదర్శించబడ్డాయని తెలిపారు.డాక్టర్ నిర్మల్ జోషి, డాక్టర్ ప్రతీక్ భట్నాగర్లను విరించి గ్రూప్ వైస్ చైర్మన్ వీ సత్యనారాయణ సత్కరించారు.హృదయ సంబంధ వ్యాధుల నివారణలో,విద్యా వ్యాప్తిలో వారి నిబద్ధతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో విరించి హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ ఏ సాయి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలి

- మేడిగడ్డ తండా గ్రామపంచాయతీలో సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు



**ఆమనగల్ ఫిబ్రవరి 15 ప్రతినిధి జ్యోతి** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల్ పరిధిలోని మేడిగడ్డ తండాలో బంజారాల ఆరాధ్య దైవ గురువు శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడవాలని అమనగల్లు మండల ఎంపీపీ అనితవిజయ్.మేడిగడ్డ తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్.కే.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ లు అన్నారు. అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో గురువారం సేవాలాల్ మహారాజ్ 285వ.జయంతి వేడుకలను మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సేవాలాల్ మహరాజ్ గారికి నైవేద్యంతో బొగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు.సేవాలాల్ మహరాజ్ తన బోధనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి కృషి ఎంతో చేశారని. వారి అభివృద్ధికి. తాండల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. అలాంటి సేవాలాల్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోడిల్లర్ కృష్ణ గిరిజన యూవ నాయకులు హేమ.రాజ్ కుమార్.రాజ.నవీన్.హరిలాల్.గోపి.రాజు.సిద్దు.పవన్.మల్లేష్ హన్మ.దేశ్య.నందు.చిన్న. గణేష్.శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన వరికుప్పల సుధాకర్ ను గురువారం మల్కీజుగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ ను సన్మానించి అభినందించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ నిరంతరం పార్టీ అభివృద్ధిని కోరుతూ కష్టపడి పనిచేసే నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని కష్టపడిన వారికి పదవులు వరిస్తాయని క్రమశిక్షణతో ఉంటూ అంకితభావంతో పార్టీ పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పథకాల లబ్ది ప్రజలకు చేకూరేలా చూడాలని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుధాకర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు జీ. ప్రవీణ్ రెడ్డి, ఈదయ్య, నారయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహా రాజ్ జయంతి వేడుకలు



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి15/ తలకొండపల్లి)** గడ్డమీది తండా గ్రామ పంచాయతి పరిధిలోని అర్లకుంట తండాలో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు,భోగ్ బండార్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంగా జరుపుకున్నారు విజయవంతం ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్ కోసం స%శీ%త్ సదు సద్గర్ సేవాలాల్ మహారాజు చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు సేవాలాల్ మహారాజు తన బోధనల వల్ల బంజారా జాతి పూరోగమించడానికి కృషి ఎంతో చేశారని వారి అభివృద్ధికి తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితం అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు అలాంటి సేవలాల్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళులు అని మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జంప్ల,భీంలాల్,సెక్రటరీ తిరుపతి,గ్రామ నాయకులు భీంలాల్,కిషన్ పాండు,జంప్ల ,దశరథ్, దశరథ్,గాంగ్య,భీకు,శ్రీరామ్ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

– పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి



**కొత్తూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకల సందర్భంగా గురువారం కొత్తూరు మండలం ,సిద్ధాపూర్ పంచాయతీ ,చింతగట్టు తండాలో గిరిజన సోదరులు మహాభోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు,ప్రతి ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ ఆశయాల కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , సేవాలాల్ మండల అధ్యక్షుడు గోపాల్ , బాసు , అన్నదాత వెంకట్ , పూజారి బాలు , రెడ్యా నాయక్ , వార్డు సభ్యుడు వెంకట్ నాయక్ ,తండా పెద్దలు,యువ నాయకులు, తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

**యాచారం ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** పారిశుద్ధ్య పనులపై పారిశుధ్య కార్మికులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం యాచారం గ్రామపంచాయతీ వద్ద సమావేశం నిర్వహించి పారిశుధ్య కార్మికులను ఎంపిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కార్మికుల సేవలు లేకుంటే గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజారోగ్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతను నెలకొల్పే విషయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు కొనియాడదగినవని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, కార్యదర్శి తిరుపతయ్య, అంగన్వాడీ వర్కర్స్, మహిళ సంఘాల సిసీలు, ఆశవర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బంజారా జాతిని సన్మార్గంలో

# నడిపిన మహనీయుడు "సేవాలాల్ మహారాజ్"

– లంబాడి సేన రాష్ట్ర అధ్యక్షుడు కేతావత్ రాము నాయక్



**శంషాబాద్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి** బంజారా జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని లంబాడి సేన రాష్ట్ర అధ్యక్షుడు రాము నాయక్ అన్నారు. గురువారం శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ తండాలో పరిధిలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలు స్థానిక గిరిజన నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తదితర ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ రాము నాయక్ తదితర ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లంబాడి సేన అధ్యక్షుడు రాము నాయక్ ,మాట్లాడుతూ... హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారుని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారన్నారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారనీ, సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. కులమత వర్గ విభేదాల పతీతంగా ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాల అడుగుజాడలలో నడవాల్సిన అవసరం ఉందన్నారుప భగవంతుడు సహకరిస్తే కృప ఉంటే షాపూర్ తండా లో సేవాలాల్ మందిర నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల తండావాసులు పాల్గొని ప్రసాదాలు తీసుకున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు మంజూరు!



**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి15/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండలానికి 2 కోట్ల 85 లక్షల నిధుల మంజూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి తలకొండపల్లి వివిధ గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల 85 లక్షల నిధులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసి రాములు,మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,సోషల్ మీడియా అసెంబ్లీ ఇన్చార్జ్ అజీమ్,డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్,నరేష్ బోల్ల యాదగిరి,శ్రావణ్. పాల్గొన్నారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశారని మరో రెండు ఈనెల వరకు అమలు చేస్తారని వారు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు రెండు నెలల్లోనే ఒక మండలానికి రెండు కోట్ల 85 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వానికి మండల అన్ని గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో ఘనంగా సేవా లాల్ జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి15:** నారాయణపేట జిల్లా మద్దూరు కొత్తపల్లి గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ 285 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో గిరిజన సోదరులు సంత్ సేవా లాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మద్దూర్ మండల కేంద్రము లో ర్యాలీ నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని వీరిలో,, ఫేరి ఫర్,, ఒకటి ధర్మ ప్రచారం ఆర్థిక సంస్కరణలు మత మార్పిడిలు అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రచించడం మొదలైనవి అన్ని ఉద్యమాలు చేసి భారతదేశంలోని దాదాపు 11 కోట్ల బంజారా ప్రజలకు ఆరోగ్య దైవంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల తహశీల్దార్ జయరాములు,మండల పరిషత్ సుపరిండెంట్ కృష్ణారావు,సెవాలాల్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,లాల్య నాయక్, అనిల్ నాయక్, రవినాయక్, కంల్యా నాయక్,సంజునాయక్,రవి నాయక్, వివిధ గ్రామాల గిరిజన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







### గ్రామీణ భారత్ బందును జయప్రదం

# చేయండి: రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి15:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రములో రేపు జరిగే కార్మికుల, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న బందును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ దేశంలో మోధి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాక ముందు ఈ దేశా రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చాక ఏ ఒక్క హమి కూడ నెరవేర్చలేదని అన్నారు.కార్మికుల కనిసవేతనలు 26వేలు అమలు చేయాలని కోరుతూన్న ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూన్న కార్మికుల సమస్యలు పట్టించుకోక పోగ ఎల్ ఐ సి,బ్యాంకు లు, రైల్వే లు, విమానయానం తదితర ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసే కోరకు పూనుకున్నాడు అని అన్నారు కార్యక్రమంలో నాయకులు వెంకట్ వివిధ రంగాల కార్మికులు పాల్గోన్నారు.

# ఘనంగా మాద్వార్ శ్రీ గట్టు తిమ్మప్ప ప్రభోత్సవం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మాద్వార్ గ్రామంలో గట్టుపై కొలువుతీరిన భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమై విలసిల్లుతున్న భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలువబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం 6 గంటల సమయంలో ప్రభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, శ్రీ గట్టు తిమ్మప్ప ప్రభోత్సవం సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారిని గట్టు పైనుంచి కిందకు పల్లకిలో తీసుకువచ్చి ప్రభోత్సవంపై ఉంచి పూజలు చేసి భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ ప్రభోత్సవాన్ని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం వరకు లాగడం జరిగింది. ఈ సంధ్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ రేపు రథసప్తమి పురస్కరించుకుని తెల్లవారుజామున స్వామివారికి కృష్ణా జలాలతో అభిషేకం, పంచామృతాభిషేకంతో తులసి పుష్పార్చన నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేయడం జరుగుతుందని అనంతరం ఉదయం 11 గంటలకు గట్టు కింద శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం సాయంత్రం 6 గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి (గట్టు తిమ్మప్ప) వస్తావా కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు,ఆలయ పూజారి సురేందర్, అర్చకులు అరవింద చారి,హన్మేశ్ చారి,సంతోష్ రెడ్డి,సాక్షి రిపోర్టర్ బాలరాజ్, వెంకటేష్ గౌడ్,ఆశప్ప,శంకర్, బ్రహ్మయ్య ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపిటిసి, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దూర్ నూతన ఎంపిడిఓగా జయరాములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి15:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ఎంపీడీఓ గా జయరామాములు నియమితులయ్యారు.ఇక్కడ ఎంపీడీఓ గా ఉన్న సుధాకర్ రెడ్డి బదిలీ కావడంతో కోయిల కొండ మండలం నుంచి మద్దూరు మండలానికి నియమితులయ్యారు.మద్దూర్ మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవలు అందిస్తానని తెలిపారు.మద్దూర్ మండలంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

# వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 15:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న అల్లంపూర్ శాసనసభ్యుడు విజయ్ డు,పెళ్ళి వేడుకల్లో జోగుళాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామంలో,బూది మునిస్వామి కొడుకు వివాహ వేడుకలకు అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు మరియు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### సద్గురు దేశం గర్వించదగ్గ గొప్ప

# ఆధ్యాత్మికవేత్త శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ : జెడ్పి చైర్ పర్సన్ సరితా





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 15 :** బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి, గిరిజనులకు ఆదర్శప్రాయుడు సద్గురు దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని జడ్పీ చైర్మన్ సరిత అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ మహారాజ్ గారి 285వ జయంతి ఉత్సవాల సందర్భంగా భోగి బండార్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సరిత ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి ఎంతో చేశారని, వారి అభివృద్ధికి, తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యా ద్వారా జీవితాలు బాగుపడతాయని , తండాల లో ఉన్న పిల్లలందరూ బడికి వెళ్ళాలని , బాల్య వివాహాలు చేయరాదన్నారు. గిరిజన కమిటీ హాల్ కొరకు అధికారుల దృష్టి కి తీసుకెల్తానని తన వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఓ చంద్రకళ , గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు, వివిధ తండాల ప్రజలు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతిమొత్తాన్ని జాగృతం చేసిన మహాపురుషుడు సేవాలాల్ మహారాజ్

- 2వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోతు అనిత

- ఘనంగా సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు



**జనగామ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):-** బాల బ్రహ్మచారి సేవాలాల్ గిరిజన జాతి కి దిశ నిర్దేశం చేసి, ఆచార వ్యవారాలను, సంస్కృతి- సంప్రదాయ లను కాపాడాలని అహింస మార్గంలో నడవాలని, ప్రపంచ శాంతి కై పాటుపడాలని, గిరిజన జాతి మొత్తాన్ని జాగృతం చేసిన మహాపురుషుడు సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని 2వ వార్డు (జనగాం) మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోతు అనిత కొనియాడారు. బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకను అనిత ఇంటి వద్ద ఉదయం 8 గంటలకు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు అనిత వాంకుడోత్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమం లో ముఖ్య అతిధి జెడ్పీసీ, ఈఓ, వ్యవసాయ శాఖ అధికారి, ఉత్సవ కమిటీ నాయకులు వాసు నాయక్, మిట్య,కాలురాం, రాజేందర్, నరేష్, చందు,భిక్కు, నాగేందర్, హరిలాల్, మాల్య,కిషన్ , దసురు, లచ్చిరామ్, మహేందర్, లాల్మ, వెంకన్న, భీమా, రఘు, దేవ, కృష్ణ, సీతారాం, నాయకులు, ఉద్యోగులు అందరూ పాల్గొని సేవాలాల్ మహారాజ్ వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# దివ్యాంగుడికి పొన్నాల ఆర్థిక సహాయం



**జనగామ,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):-** కొలువు దొరికినా హైదరాబాద్ లో ఉండేందుకు నివాస వసతి లేక ప్రైవేట్ ఉద్యోగంలో చేరలేని పరిస్థితి లో ఉన్న ఓ దివ్యంగుడికి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేయూతనిచ్చారు. ఉన్నత చదువులు చదివి రెండు సార్లు గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణుడైన పాలకుర్తి కి చెందిన ఏనుగు తల నాగరాజు హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ కంపెనీ లో చేరేందుకు నెలరోజుల గృహ వసతి, గృహ చార్జీల కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పొన్నాల లక్ష్మయ్య ఆరు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈరోజు ఆయన పుట్టిన రోజు సందర్భంగా పొన్నాల యువసేన నాయకులు ధర్మ పురి శ్రీనివాస్, ఎండీ మాజీద్, సౌద మహేష్, గోవింద్ రెడ్డి, కొలను పాక శివరాజ్, ఫయాజ్ రాజేష్ లు నాగరాజుకు ఈ సహాయాన్ని అందించడం జరిగింది.

## ఘనంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



**జనగామ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):-** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బుధవారం పొన్నాల యువసేన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, నీల రామ్ మనోహర్, నీల యాదగిరి, మల్లిగారి రాజు, ఎండీ అన్వర్, ఎండీ మాజీద్, గుర్రం నాగరాజు, గురువయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమళ్ల శ్రీనివాస్, దేవరాయ నాగరాజు, ఉడుగుల నర్సింహులు, పానుగంటి ప్రవీణ్, కొన్నే మహేందర్ రెడ్డి, సాలెంద్ర శ్రీనివాస్, పరశురాములు, శ్రీనివాస్ రెడ్డి, బిర్రు నరసింహులు, నరేష్ గౌడ్, మూడ శ్రీనివాస్, యాట క్రాంతి కుమార్, సౌడ మహేష్, ఊళ్లేంగుల సందీప్, బాల్నే నరేష్, ఎండీ ఫయాజ్ సుల్తాన్, గోవింద్ రెడ్డి, రఘు ఠాకూర్, రాజ్ కుమార్, కొలనుపక్ శివరాజ్, ఎండీ అజామ్ ఎండీ అలిమోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేల





**రాయపోల్ ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ ముగాజ్ పల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురువారం ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు ఒకరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుడుం శివలింగం మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని అన్నారు. ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన విద్యార్థులు తమ తోటి విద్యార్థుల ముందు ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓగా హర్షిత, మండల విద్యాధికారి అభినయ్, ప్రధానోపాధ్యాయురాలుగా శ్రీవల్లిక, ఉపాధ్యాయులుగా భరత్, భరణి, మారుతిలు వ్యవహరించారు.

## హుస్నాబాద్ డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం

- ఈనెల 13న క్రైస్తవ మందిరం, విశ్వాసులపై దాడి
- తీవ్రంగా ఖండించిన డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ
- ఈనెల17వ తేదీన శాంతియుత ర్యాలీ - ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు



**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం గురువారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కి అతి సమీపంగా ఉన్న చేవెళ్ల నియోజక వర్గం లోని శేంకరపల్లి మండలం జాన్వడ అనే గ్రామంలో ఈనెల 13వ తేదీన క్రైస్తవ మందిరం, విశ్వాసుల పైన జరిగిన దాడిని కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. స్వతంత్ర భారత రాజ్యంలో ప్రతి వారికి స్వేచ్ఛ సమానత్వం ఉన్నవి, కానీ కొంతమంది మత చాంద్రసవాదులు రాజ్యాంగాన్ని మరియు ప్రజాస్వామ్యాన్ని కాలదన్నుతూ కర్రలతో రాడ్లతో, రాళ్లతో చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులు అని చూడకుండా మందిరంలో చొరబడి దళిత క్రైస్తవులపై భయంకరంగా దాడి చేయడం జరిగిందని ఈ దాడిలో ముగ్గురు ప్రాణాలతో పోరాడుచున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సిగ్గుపడే విషయం ఇది ఏ మతం మీద, ఏ వర్గం మీద ఇలాంటివి జరగడము దురదృష్టం ఈ సంఘటనను హుస్నాబాద్ క్రైస్తవ సమాజమంతా ముక్త ఖండంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు దీనిపైన స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గాయపడిన వారికి సరైన వైద్యం అందించి ఆ మందిర విషయంలో చొరవ తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఇట్టి సమస్య గురించి హుస్నాబాద్ క్రైస్తవ సమాజమంతా ఈనెల 17వ తారీకు మధ్యాహ్నం 3 గంటలకు శాంతియు-ంతరాలి నిర్వహించబడుతుందని తెలిపారు. క్రైస్తవ మైనారిటీ, దళిత ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని నిరసన తెలియపరచవలసిందిగా కోరారు.

# హిందూ వాహిని మండల కమిటీ ఏర్పాటు

**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక** సిద్దిపేట జిల్లా సంయోజక్ బసవరాజు సత్యం ఆధ్వర్యంలో హిందు వాహిని కొండపాక మండల కమిటీకి బాధ్యులను నియమించారు. మండల సంయోజక్ గా గజ్వేల్ శ్రీకాంత్, సహా సంయోజక్ గా రాశుల కిషన్ రావు, సమాచార సేకరణ ప్రముఖ్లు ప్రవీణ్, సంపర్కుగా చిలుముల కనకయ్య, తదితరులను నియమించారు, ఈ సందర్భంగా బసవరాజు సత్యం మాట్లాడుతూ.. సిద్దిపేటలో శివాజీ విగ్రహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ సందర్భంగా చేపట్టనున్న బైక్ ర్యాలీని దిగ్విజయం చేయాలని కోరారు. హైందవ సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంపర్కు సహ ప్రముఖ్ చిలుముల నరహరి, జిల్లా సహా సంయోజక్ బండి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ కమిటీల ఏర్పాటు దుద్దెడ గ్రామ హిందూ వాహిని కమిటీ గ్రామ సంయోజక్ గా గొడుగు వేణు, సహా సంయోజకుగా చుంచు ఉపేందర్, సదాస్యులుగా వి.మహేందర్, లింగం చందు, కాట రమేష్, కనకయ్య, నవీన్, నాగరాజు, శ్రీహరి, తదితరులను ఎన్నుకున్నారు. అంకిరెడ్డిపల్లి గ్రామ కమిటీ సంయోజక్ గా శివాజీ రావు, సహ సంయోజక్ గా సిహెచ్.రాజు నియమితులయ్యారు. నూతన భాద్యులందరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బసవరాజు సత్యం హైందవ సంస్కృతి పరిరక్షణకు కంకణ బద్ధులై పని చేయాలని తెలిపారు.

## వీఓఏలకు లోకోస్ యాప్ పై శిక్షణ తరగతులు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రము లోని వెలుగు సమాఖ్య భవనంలో ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన సీసీ లకు వీఓఏలకు లోకోస్ యాప్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిజిఎం ఆడిటర్ చారి ముఖ్యఅతిథిగా హాజరై లోకొస్ యాప్ ఉపయోగాలు వాటి నిర్వహణ పై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సర్ఫ్ ద్వారా మహిళ రుణాల పొదుపులు రేపటినుండి కేంద్రం ఆధ్వర్యంలోని ఎన్ఆర్ఎల్ఎం ద్వారా కొనసాగుతాయని తెలిపారు. లోకోస్ యాప్ లో మహిళా సంఘంలోని ప్రతి సభ్యురాలు ఆధార్, బ్యాంకు పాస్ బుక్ , మొబైల్ నెంబర్ , లైవ్ ఫోటోలు వంటి వివరాలను పొందుపరుస్తున్నట్లు వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన అన్ని గ్రామాల వీఓఏలకు ఐడెంటి కార్డులను అందజేశారు. ప్రతి సమావేశానికి ఐడెంటి కార్డు తో హాజరుకావాలని ఆయన సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

- శాసనసభలో బిసి కులగణన తీర్మానం పట్ల హర్షం



**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** బీసీ కులగనన శాసనసభలో తీర్మానం పట్ల గురువారం స్థానిక బిసి నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అయిలేష్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెరుమాండ్ల నర్సాగౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, మేకల వీరన్న యాదవ్, కోహెడ కొమురయ్య, దుబ్బాల శ్రీనివాస్, ముత్తోజు కుమారస్వామి, ప్రసాద్, భగవాన్ సింగ్, ఆవుల వెంకటయ్య, బాలరాజు చారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం



**నంగునూరు ప్రజాజ్యోతి :**నర్మెట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దేశ్ పాండే పౌండేషన్ అధ్వర్యంలో "స్కిల్ ఇన్ విలేజ్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల రోజులుగా విద్యార్థులను జూనియర్ సీనియర్ విభాగాలు జరిగిన పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పరీక్షలో నర్మెట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ లెవెల్ లో ప్రథమ ద్వితయశ్రేణి విజయం సాధించడం జరిగింది అందులో భాగంగా పాఠశాల విద్యార్థులను మరియు యంఇఓ దేశిరెడ్డి ని సన్మనించడం జరిగినది. అనంతరం ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సెంటర్ టీచర్లు శిల్ప చంద్రకళ ను సంతోష్ అనుపమ టీచర్ యాదగిరి లను అభినందించడం జరిగింది.

## ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వల్లనే గిరిజన జీవితాలలో వెలుగులు

- నియోజకవర్గ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కృషి
- బిఆర్ఎస్ నాయకులు భయపెడితే భయపడేది లేదు
- శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయలను స్ఫూర్తిగా తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వల్లనే గిరిజన జీవితాలలో వెలుగులు నిండాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ బంజారా భవన్ లో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గిరిజన మహిళలతో సాంప్రదాయక నృత్యాలు చేసి అందర్నీ అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నీళ్ల కోసం అసెంబ్లీలో చర్చిస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తన పై ఎదురుదాడికి దిగుతున్నారని మండి పడ్డారు. బిఆర్ఎస్ నాయకులు భయపెడితే భయపడేది లేదని, వాళ్లకు తానేమీ పాలేరును కాదన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు.

## బీసీ ఓట్లతో గెలిచి బీసీ మంత్రిపైనే అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

- మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి పిచ్చికూతలు - నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు
- బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు - బీసీ సంఘం నాయకులు మార్క అనిల్ గౌడ్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** కౌశిక్ రెడ్డి బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని బీసీ సంఘం నాయకులు మార్క అనిల్ గౌడ్ హెచ్చరించారు. ఎమ్మెల్సీగా హుజురాబాద్ నియోజకవర్గంలో నువ్వు అనుసరించిన పద్ధతి నువ్వు మాట్లాడిన మాటలకు ప్రజలు నీ గురించి ఏం మాట్లాడుకున్నారో అందరికీ తెలుసు అన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో 35 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి చిన్న వయ-సులోనే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై 39 మంది ఎంపీలకు కన్వీనర్ గా వ్యవహరించి నేడు హుస్నాబాద్ నుంచి గెలుపొంది తెలంగాణ ప్రభుత్వంలో కీలక మంత్రిగా ప్రజా పాలన అందిస్తున్న పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత కూడా నీకు లేదన్నారు. హుజురాబాద్ శాసనసభ ఎన్నికలలో నీ కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ఓటర్లను మానసికంగా ఇబ్బంది పెట్టావని దయగల ఓటర్లు ఎక్కడ ఈ పిచ్చోడు చచ్చిపోతాడు అని ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఆ ఓట్లు వేసిన వాళ్లలో ఎక్కువ ఓట్లు ఉన్న సామాజిక వర్గం బీసీలదే అలాంటి బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకున్ని సతీమణిని కలుపుతూ ఊహాజనితంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశావు బీసీల ఓట్లతో గెలిచిన నువ్వు బీసీ నాయకత్వాన్ని విమర్శించటం సిగ్గుచేటు అన్నారు. దయచేసి మన బీసీ సామాజిక వర్గ ప్రజలు ఇలాంటి వాళ్లకు చట్టసభకు వెళ్లే అవకాశం ఇవ్వద్దు అన్నారు. ఇవాళ మన ఓట్లతో గెలిచి మన బీసీ ప్రజా ప్రతినిధిని నోటికి అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్న ఇతని అహంకారానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పొన్నం ప్రభాకర్, వారి సతీమణి గురించి తప్పుగా మాట్లాడిన కౌశిక్ రెడ్డి వెంటనే వారి కుటుంబానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వెంకట్రావ్ పేటలో గ్రామ సభ



**తొగుట,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో ప్రత్యేక అధికారి తహశీల్దారు శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యదర్శి నర్సింగరావు, ఎంపిటిసి కంకణాల నరసింహులు ను గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు వెంటనే దోమల నివారణ మందు పిచికారి చేయాలని వీధిలైట్లు సింగల్ ఫేస్ మోటార్లు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం పాఠశాల అవరణలో వెళ్లి అక్కడ మరుగుదొడ్ల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థికి ఘన సన్మానం



**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట మండలం కేశ నాయక్ తండ గ్రామ పంచాయితీ పరిధిలో గిరిజన విద్యార్థికి ఘనంగా గిరిజన సంఘ నేతలు సన్మానించారు. గిరిజన కుటుంబానికి చెందిన లావుడియా రాజేందర్ తండ్రి భీమా కానిస్టేబుల్ నియామకల్లో రాష్ట్రంలో 162 మార్కులతో ప్రథమ ర్యాంక్ సాధించగా గురువారం గిరిజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, నునావత్ మోహన్ నాయక్, గుగూలోతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహా మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మండల పరిధి పెద్దకోడూర్ గ్రామంలో మహా మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు. పెన్నులు .కాపీలు పలకలు.అందించిన మన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులకు సహాయ సహకారం ఎల్లవేళలా మహా మిత్ర అసోసియేషన్ ఎల్లవేళల విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహా మిత్ర అసోసియేషన్ సభ్యులు విఠల్ రెడ్డి లింగం , మహిపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజలింగం రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభ, కవిత ,అంజిత తదితరులు పాల్గొన్నారు.

## లైట్ మోటార్ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):** మండల లైట్ వెయిట్ మోటర్ డ్రైవింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం. అధ్యక్షులు కుండెతిరుపతికుర్మ,బీరయ్య,ఉపాధ్యక్షులు పొయ్యిల బిక్షపతి,ప్రధాన కార్యదర్శి పిట్ల పోషయ్య,సహాయ కార్యదర్శి గుండు వెంకటేష్ కోశాధికారి: పూసల కోనేటి కరుణాకర్,ఉప కోశాధికారి మిట్టపల్లిబైండ్ల సుధాకర్ ,సలహాదారులు..వేములవాడ చందు,ఒగ్గు రమేష్ కుర్మ,కార్యవర్గ సభ్యులు. ఇట్టబోయిన బాబు,బబ్బురు కర్ణాకర్,పూసల కోనేటి రాజు,తమ్మలి సంతోష్, చిట్యాలనవీన్, బబ్బురు, ప్రశాంత్, ఇట్టబోయినరమేష్ ,సమన్వయ కర్తలు,పూసల కోనేటి మహేష్,అంబటి భరత్,,ఏదుల్ల రాజిరెడ్డి,ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లైట్ మోటార్ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):** మండల లైట్ వెయిట్ మోటర్ డ్రైవింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం. అధ్యక్షులు కుండెతిరుపతికుర్మ,బీరయ్య,ఉపాధ్యక్షులు పొయ్యిల బిక్షపతి,ప్రధాన కార్యదర్శి పిట్ల పోషయ్య,సహాయ కార్యదర్శి గుండు వెంకటేష్ కోశాధికారి: పూసల కోనేటి కరుణాకర్,ఉప కోశాధికారి మిట్టపల్లిబైండ్ల సుధాకర్ ,సలహాదారులు.వేములవాడ చందు,ఒగ్గు రమేష్ కుర్మ,కార్యవర్గ సభ్యులు.ఇట్టబోయిన బాబు,బబ్బురు కర్ణాకర్,పూసల కోనేటి రాజు,తమ్మలి సంతోష్,చిట్యాలనవీన్, బబ్బురు, ప్రశాంత్, ఇట్టబోయినరమేష్ ,సమన్వయ కర్తలు, పూసల కోనేటి మహేష్,అంబటి భరత్,, ఏదుల్ల రాజిరెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.